పసుమర్తి పద్మ విహాన్ జన్మదిన వేడుకలు



3లో


PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd


రాజుపేట నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



3లో


Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 268 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 22 సెప్టెంబర్ 2026


## తెలంగాణ మలిదశ ఉద్యమంలో

# కీలక పాత్ర

- లింగాల కేదారి, పుష్పలత సేవలు మరువలేనివి
- వారి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకితభావంతో సేవలందించిన లింగాల కేదారి, ఆయన భార్య పుష్పలత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో లింగాల కేదారి, పుష్పలత అంకితభావంతో అందించిన సేవలను సీఎం గుర్తు చేసుకున్నారు. కేదారి దంపతులు ఒక సాధారణ హోటల్ నడుపుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, వృథా చేయకూడదని అవగాహన కల్పిస్తూ, సమాజం పట్ల ఎంతో బాధ్యతగా నడుచుకున్నారు. ఉద్యమ సమయంలో వీరు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారు. హనుమకొండలోని శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న, ఆయన భార్య పుష్పలత 2026 సెప్టెంబర్ 10న విషాదకర సంఘటనలో మరణించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ నుంచి సీఎం ఓఎస్డీ రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. మంజూరైన ఆర్థిక సాయాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. **మండల రాజు కుటుంబానికి రూ.5 లక్షల సాయం**తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ మిగతా2లో...



## పార్టీ శ్రేణుల అణచి వేతకు

# రాష్ట్ర సర్కారు కుట్ర

- ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం
- మేం తప్పులు చేస్తే చర్యలు తీసుకోవచ్చు
- సిరిసిల్లలో 8 వేల ఎకరాలు? కబ్జా చేసిందెవరు? : బీఆర్ఎస్ నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన
- జూరాలలో నీళ్లున్నా ఎందుకు విడుదల చేయటం లేదు?
- ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం : నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన

**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూరాల ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. జూరాల ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వరద జలాలపై కట్టిన ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం నీరు తీసుకెళ్తుంటే ఇక్కడ నికర జలాలపై నిర్మించిన ప్రాజెక్టుల కింద కూడా నీరు ఇవ్వడం లేదని చెప్పారు. ఈ ఏడాది వచ్చిన 248 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణ మిగతా2లో...

# 'దానం' పిటిషన్ విచారణకు అనుమతి

## - రేపు సుప్రీంకోర్డులో విచారణ




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** దానం నాగేందర్ పిటిషన్ విచారణకు అత్యున్నత న్యాయస్థానం అనుమతించింది. తెలంగాణ హైకోర్టు అనర్హత ఆదేశాల నేపథ్యంలో ఉప ఎన్నిక నోటిఫికేషన్‌పై ఆందోళనగా ఉందని దానం నాగేం దర్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గి సుప్రీంకోర్టుకు నివేదించారు. అందువల్ల ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. పార్టీ ఫిరాయించా రన్న కారణంతో తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పును ఈనెల 19న దానం నాగేందర్ సుప్రీంకోర్టులో మిగతా2లో...

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు

# హైకోర్టు నోటీసులు

## - స్పీకర్‌ను దూషించారన్న ఆరోపణల కేసులో..



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను దూషించారన్న ఆరోపణలతో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, నవీన్ కుమార్‌రెడ్డిలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రిమాండ్‌ను తిరస్కరిస్తూ ఈనెల ఎనిమిదిన కింది కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మధుసూదన్ రావు సోమవారం విచారించారు. పీపీ వాదిస్తూ స్పీకర్ కులం తెలిసేలా కావాలనే అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలను రిమాండ్‌కు పంపేందుకు మెజిస్ట్రేట్ నిరాకరించడం చట్ట వ్యతిరేకమన్నారు. పలువురు సాక్షుల వాంగ్మూలాలతోపాటు మిగతా2లో...

## కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు : జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా2లో...

## ప్రతి గ్రామపంచాయతీని మోడల్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో మంత్రి సీతక్క ఈరోజు (సోమవారం) ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై సమీక్షించారు. ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో తీవ్రత అందరికీ తెలుసునని.. ఈ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.**రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నాం..** అక్టోబర్ 2వ తేదీన మిగతా2లో...



# జూరాల వద్ద హైటెన్షన్

- సాగునీటి కోసం రైతుల ఆందోళన
- ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం యత్నం, అరెస్ట్
- ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్
- డ్యాం చుట్టూ పోలీస్ పహారా
- గులాబీ నేతలు వర్సెస్ పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట
- రైతుల నిరసనకు మద్దతుగా బీఆర్ఎస్ ధర్నా, హౌస్ అరెస్టులు

**ఆత్మకూరు, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపుతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. జూరాల డ్యాం ముట్టడికి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావడంతో ప్రాజెక్టు వద్ద హైటెన్షన్ నెలకొంది. రైతుల ఆందోళనకు మద్దతుగా జూరాల డ్యాంపై ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునివ్వడంతో పోలీసులు

మిగతా2లో...

## సోనియా గాంధీకి

# ఢిల్లీ కోర్టు షాక్

- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు
- పౌరసత్వం పొందడానికి మూడేండ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు
- గతంలో దీనిపై దర్యాప్తును తిరస్కరించిన మేజిస్ట్రియల్ కోర్టు
- తాజాగా దాన్ని కొట్టివేస్తూ ఆదేశాలు



2లో

# పార్టీ శ్రేణుల అణచి వేతకు రాష్ట్ర సర్కారు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

కేవలం 28 టీఎంసీలు మాత్రమే వాడిందని వివరించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి పాలమూరు రైతులకు మొదటి శత్రువులా తయారయ్యారని అన్నారు. ఎల్‌నినో తరహాలో ఎల్ కాంగో వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. రైతుల కోసం వెళ్లిన బీఆర్ఎస్ నేతలను దుర్మార్గంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో భయటపెట్టలేరని అన్నారు. జూరాల కింద ఒక్క ఎకరం పంట ఎండినా కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకుంటే పెద్ద ఉద్యమానికి శ్రీకారం చుడతామనీ, ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాలు కాకుండా రైతుల ప్రయోజనాలు ముఖ్యం కావాలని సూచించారు. రైతుల విషయంలో రాజకీయం చేయొద్దని కోరారు. కన్నేపల్లి, నార్లాపూర్ పంపులను వెంటనే ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి పది టీఎంసీల నీరు తీసుకొచ్చి పంటలను కాపాడాలని చెప్పారు. తాము ఏమైనా తప్పులు చేసి ఉంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు అయినా తీసుకోవచ్చని అన్నారు. డ్రామాలు తగవనీ, భూముల వద్దకు వెళ్లి ఏం చేస్తారని ప్రశ్నించారు.ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని సవాల్ చేస్తే ఇప్పటి వరకు కనీసం స్పందన లేదని అన్నారు. సిరిసిల్ల వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చెప్తారని ప్రశ్నించారు. నేతన్నల ఆత్మహత్యలు, రైతుబంధు ఎగ్గొట్టింది వివరిస్తారా?అని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో చేసిన అభివృద్ధిని చూసి కొడంగల్‌లో అమలు చేసేందుకు వస్తున్నారేమోనని అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు సిరిసిల్లలో ఎనిమిది వేల ఎకరాల భూమిని ఎవరు కబ్జా చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తప్పుడు ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలనూ మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజన్న దర్శనం చేసుకుని పాప ప్రక్షాళన చేసుకోవాలని సూచించారు.

**పలువురి చేరిక**

తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గం జాఫర్ ఘడ్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్థానిక బీఆర్ఎస్ నేతలు యాస జితేందర్ రెడ్డి, తాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, యాస సందీప్ రెడ్డి, చిడిమిల్ల మధు రెడ్డి పాల్గొన్నారు.

# ‘దానం’ పిటిషన్ విచారణకు అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

సవాల్ చేశారు. ఈ అనర్హత పిటిషన్‌పై విచారణ జరపాలని దానం నాగేందర్ తరఫు ముకుల్ రోహిత్గి సోమవారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ముందు ప్రస్తావించారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌ను తిరస్కరించగా, తెలంగాణ హైకోర్టు విచారించి అనర్హతా వేటు వేసిందని వివరించారు. ఉప ఎన్నికకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని అందువల్ల అత్యవసరంగా విచారించాలని కోరారు. ‘రేపటి విచారణ జాబితాలో అత్యవసరంగా విచారించాలని కోరుతున్నాను. గత శుక్రవారం తెలంగాణ హైకోర్టు దానం నాగేందర్ ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటించింది. ఇదే విషయంలో దానం నాగేందర్ పై పార్టీ ఫిరాయింపుల పిటిషన్‌ను స్పీకర్ తిరస్కరించారు. దానం నాగేందర్ తన పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నారు. కానీ.. పార్టీతో సంబంధం లేని వ్యక్తి (బీజేపీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్) ఈ పిటిషన్ ను వేశారు’ అని ధర్మాసనానికి నివేదించారు. ఇది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లోని అనర్హతకు సంబంధించినదని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం, స్పీకర్ ఖైరతాబాద్ ఖాళీ అని నోటిఫై చేస్తే ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసే ఆస్కారం ఉందన్నారు. అందువల్ల పిటిషన్‌ను నేడు (మంగళవారం) విచారణ చేపట్టాలని కోరారు. ప్రతివాదుల తరపు న్యాయవాదులు కూడా కోర్టు హాల్‌లోనే ఉన్నారని నివేదించారు. దీనిపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి తరపు సీనియర్ న్యాయవాది మహేశ్ జత్మలాని స్పందిస్తూ, రేపు (బుధవారం) ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. అన్ని వైపుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని తెలిపింది. అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న తాను 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినందుకు రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లోని పేరా 2(1)(ఎ) రెడ్ విత్ ఆర్టికల్ 191(2)కింద తనను హైకోర్టు అనర్హుడిగా ప్రకటించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఎమ్మెల్యే అనర్హత విషయంలో స్పీకర్ తీసుకొనే నిర్ణయా లను న్యాయ స్థానాలుసమీక్షించడానికి వీలులేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# ఉద్యోగ సంఘాల చర్చల్లో ప్రతిష్టంభన

**సీఎస్‌తో ఉద్యోగ సంఘాల భేటీ**

**ప్రధాన డిమాండ్లు ప్రస్తావించిన సంఘాలు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వంతో ఉద్యోగ సంఘాల చర్చలు వాయిదా పడ్డాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందుబాటులో లేకపోవడంతో మంగళవారం సాయంత్రం 6 గంటలకు సమావేశమవుదామని ఉద్యోగ సంఘాల నాయకులకు సీఎస్ సంజయ్ జాజు వెల్లడించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన ప్రధాన డిమాండ్లు ఆర్థికపరమైన అంశాలు కావటంతో భట్టి విక్రమార్కతో చర్చించాలని ఇరువురు భావిస్తున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎస్ సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమావేశమయ్యారు. ప్రధానంగా నాలుగు డిమాండ్లపై వారు చర్చించారు. సమావేశం ప్రారంభం కాగానే తొలుత నూతన ఉద్యోగ ఆరోగ్య పథకంపై చర్చించారు. దాదాపు ఒక గంటపాటు అదే అంశంపై చర్చించడంతో ఉద్యోగ సంఘాల నేతలు మిగిలిన అంశాలను కూడా చర్చించాలని కోరారు. పీఆర్సీని అమలు చేయాలనీ, పెండింగ్ ఉన్న డీఏల మంజూరు, ఉద్యోగులకు, పెన్షనర్లకు పెండింగ్ బకాయిలను చెల్లించేందుకు ప్రతి నెల రూ.2,000 కోట్లు కేటాయించడం, అందులో 50 శాతం ఉద్యోగులకు, 50 శాతం పెన్షనర్లకు చెల్లించాలని నేతలు కోరారు. అదే విధంగా సీపీఎస్ రద్దు, 2003 డీయస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్లను ముందుకు తెచ్చారు. దీనిపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లి మరోసారి రాత్రి 7.30 గంటలకు చర్చిద్దామని సీఎస్ కోరారు. దీంతో ఉద్యోగ సంఘాల నేతలు మరోసారి సమావేశానికి సిద్ధమవగా, డిప్యూటీ సీఎం అందుబాటులో లేని కారణంగా చర్చలను నేటి సాయంత్రం 6 గంటలకు వాయిదా వేసినట్టు సీఎస్ సమాచారాన్ని అందజేశారు. సీఎస్ సమావేశం సందర్భంగా సీపీఎస్ రద్దు విషయంలో ఎనిమిది అధికారులతో కమిటీ వేయనున్నట్టు సూత్రప్రాయంగా వెల్లడించినట్టు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. నెలాఖరు లోగా పీఆర్సీ రిపోర్ట్ ను తెప్పించుకుంటానని సీఎస్ వెల్లడించారని తెలిపారు. ఈ సమావేశంలో టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీజీవోస్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, పీఆర్టీయూ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, టీఎన్జీవో, టీజీవో ప్రధాన కార్యదర్శులు ముజీబ్, బి.శ్యాం, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు మధుసూదన్ రెడ్డి, కృష్ణమూర్తి, కస్తూరి వెంకటేశ్వర్లు, సోమయ్య, పి.వెంకటరెడ్డి, అబ్దుల్లా, కటకం రమేశ్, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

# బీమా రంగంలోనూ యూపీఐ

**- పబ్లిక్ ఇన్సూరెన్స్ రిజిస్ట్రీకి ఐఆర్‌డీఏఐ కసరత్తు**




**న్యూఢిల్లీ సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత బీమా రంగంలో సమూల మార్పులు తెచ్చేందుకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) ప్రయత్నాలు ముమ్మరం చేసింది. డిజిటల్ పేమెంట్స్ రంగంలో యుపిఐ సంచలనం సృష్టించినట్లే.. బీమా రంగంలోనూ పారదర్శకతను పెంచేందుకు ప్రతిపాదిత పబ్లిక్ ఇన్సూరెన్స్ రిజిస్ట్రీ (పీఐఆర్) తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఐఆర్‌డీఏఐ ఇటీవల ఒక సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. పాలసీదారులకు అన్ని బీమా వివరాలు ఒకే చోట లభించడం, సులభంగా కేవైసీ పూర్తి చేయడం, క్లెయిమ్ చరిత్ర అందుబాటులోకి రావడం వంటి ప్రయోజనాలు ఈ వ్యవస్థ ద్వారా చేకూరుతాయి. జీ-20 డీపీఐ మార్గదర్శకాల ఆధారంగా రూపొందిస్తున్న ఈ ఫెడరేటెడ్ ఆర్కిటెక్చర్ విధానం వల్ల డేటా భద్రతకు ఎటువంటి భంగం కలగకుండా పాలసీదారులకు, బీమా సంస్థలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ వ్యవస్థ ద్వారా సమాచారమంతా ఒకే చోట కేంద్రీకృతం కాకుండా డేటా ఎక్కడ సేకరించబడిందో అక్కడే సురక్షితంగా ఉండేలా ఫెడరేటెడ్ ఆర్కిటెక్చర్‌ను అవలంబిస్తున్నారు. దీని ద్వారా పాలసీదారులకు జీవిత, ఆరోగ్య, మోటార్ , ఆస్తి బీమాలకు సంబంధించిన అన్ని పాలసీల వివరాలు ఒకే చోట కనిపిస్తాయి. నామినీలు, రెన్యూవల్స్, క్లెయిమ్‌లు సులభంగా పర్యవేక్షించవచ్చు. పాలసీల మార్పిడి (పోర్టబిలిటీ) మరింత సులభమవుతుంది. బీమా కంపెనీలకు పాలసీలు, క్లెయిమ్ చరిత్ర పారదర్శకంగా లభించడం వల్ల అండర్‌రైటింగ్ ఖచ్చితత్వం పెరుగుతుంది. మోసాలను అరికట్టడానికి వీలవుతుందని ఐఆర్‌డీఏఐ వర్గాలు భావిస్తున్నాయి. బ్యాంకులు, ప్రభుత్వాలకు కూడా వెరిఫైడ్ కవరేజ్ డేటా అందుబాటులోకి రావడం వల్ల రుణాల మంజూరు, సంక్షేమ పథకాల అమలు మరింత సులభమవుతుంది.ప్రస్తుతం బీమా రంగంలో పాలసీదారులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒకే వ్యక్తి వివిధ బీమా సంస్థల నుంచి పాలసీలు తీసుకున్నప్పటికీ ప్రతిసారీ కేవైసీ ప్రక్రియను విడివిడిగా పూర్తి చేయాల్సి వస్తోంది. అలాగే, క్లెయిమ్ చరిత్ర అందుబాటులో లేకపోవడం వల్ల అండర్‌రైటింగ్‌లో ఇబ్బందులు తలెత్తుతు న్నాయి.అంతేకాకుండా వినియోగదారులు తమకు నచ్చిన బీమా పాలసీని సులభంగా పోల్చుకునే అవకాశం లేక, ఏజెంట్లు చెప్పే మాటల మీదే ఆధారపడాల్సి వస్తోంది. ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు వీలుగా ఇన్సూరెన్స్ ఇన్ఫర్మేషన్ బ్యూరోను పూర్తిగా ఐఆర్‌డీఏఐ యాజమాన్యంలోని లాభాపేక్ష లేని సంస్థగా పునర్వ్యవస్థీకరించాలని ప్రతిపాదించారు.

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్ ఇచ్చింది. 1983లో భారత పౌరసత్వం పొందేందుకు మూడేండ్ల ముందే సోనియా గాంధీ పేరును ఓటర్ల జాబితాలో చేర్చారన్న ఆరోపణపై విచారణకు నిరాకరిస్తూ గతంలో మేజిస్ట్రేట్ ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ దాఖలైన రివిజన్ పిటిషన్‌ను అనుమతించింది. ఈ పిటిషన్ను తిరిగి విచారణ చేపట్టాలంటూ ఢిల్లీ కోర్టు సోమ వారం ఆదేశించింది. మేజిస్ట్రేట్ ఉత్తర్వును సరైన వివరణ లేనిదిగా పేర్కొంటూ ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే దానిని కొట్టివే శారు. రౌస్ అవెన్యూ కోర్టుల సెంట్రల్ ఢిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అడ్వకేట్ వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్ను దాఖలు చేశారు.“భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 175(3)ను పాటిం చకపోవడం, ముఖ్యంగా సంబంధిత పోలీస్ అధికారి వాదనలు వినకపోవడం, సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి స్టేటస్ రిపోర్ట్ తెప్పిం చకపోవడం వంటి కారణాల వల్ల సదరు ఉత్తర్వు లో చట్టపరంగా స్పష్టమైన లోపం ఉంది. చట్టం ప్రకారం ఉన్న రెండు మార్గాలను అంటే ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించడం లేదా ప్రత్యా మ్నాయంగా బీఎన్ఎస్ఎస్ కింద విచారణ జరపడం వంటి అంశాలను మేజిస్ట్రేట్ పరిగణ నలోకి తీసుకోనందున ఆ ఉత్తర్వులో ఎటువంటి వివరణా లేదని స్పష్టమవుతోంది.” అని న్యాయమూర్తి అన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సమయంలో అదృశ్యమైన మండల రాజు కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన మండల సమ్మిరెడ్డి కుమారుడు మండల రాజు (34) 2013 జూన్ 20న ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమయ్యారు.ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విజ్ఞప్తి మేరకు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ ఉద్యమంలో మండల రాజు చురుకుగా పాల్గొన్నారని, ఈ క్రమంలో ఆయన అరెస్టై చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్బంధించబడ్డారని, ఆ తర్వాత కాలంలో అదృశ్యమయ్యారని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొన్నారు. మండల రాజు తన వృద్ధ తల్లిదండ్రులకు ఏకైక కుమారుడని, ప్రస్తుతం వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రోజువారీ జీవనోపాధికి ఎలాంటి ఆధారం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ అమరవీరుల కోటా కింద మానవతా దృక్పథంతో ఆయన తల్లిదండ్రులకు ఆర్థిక సాయం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గొర్లవీడు గ్రామానికి చెందిన మండల సమ్మి రెడ్డికి రూ. 5 లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

వీడియో ఫుటేజీలను సేకరించి కోర్టుకు సమర్పించినప్పటికీ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ప్రత్యేక కోర్టు పరిధిలో ఉన్నందున మెజిస్ట్రేట్ రిమాండ్‌ను తిరస్కరించలేరని చెప్పారు. ఆ ఉత్తర్వులను రద్దు చేసి ఎమ్మెల్సీల రిమాండ్‌కు ఆదేశించాలన్నారు. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 23వ తేదీకి వాయిదా వేసింది.

# జూరాల వద్ద హైటెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టు చుట్టూ 12 కిలోమీటర్ల పరిధిలో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ మంత్రులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బాసు హనుమంతునాయుడు తదితరులను పోలీసులు తెల్లవారుజామున హౌస్ అరెస్ట్ చేశారు. పాలమూరు జిల్లాలో సాగునీటి కోసం రెండు రోజులుగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. జూరాల ఆయకట్టులో పొలాలు ఎండిపోవడంతో శనివారం రైతులే స్వయంగా ఎడమ కాలువ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. దీంతో అధికారులు అర్ధరాత్రి తిరిగి గేట్లు మూసివేశారు. ఈ నేపథ్యంలో జూరాల ఆయకట్టు రైతులకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం జూరాల ప్రాజెక్టు ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జూరాలకు బయలుదేరారు. నందిమల్ల వద్ద పోలీసులు ఆయనను అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించారు. దీంతో రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయాలని నిరసన తెలిపేందుకు రైతులతో కలిసి వెళ్లడం నేరమా అంటూ చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. రైతులు, బీఆర్ఎస్ శ్రేణుల్ని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడ కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది.

# ప్రతి గ్రామపంచాయతీని మోడల్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

గ్రామసభలు నిర్వహించి యాక్షన్ ప్లాన్‌పై తీర్మానాలను ప్రవేశపెట్టాలని మంత్రి సీతక్క మార్గనిర్దేశం చేశారు. ఆయా గ్రామాల వారీగా అవసరాలు, నిధుల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యం క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది పంచాయతీలకు వచ్చే అన్ని నిధులపై గ్రామసభల్లో చర్చించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద రూ.6,700 కోట్లను ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో సగటున రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పనులు అడిగిన వారందరికీ కల్పించాలని సూచించారు.**ఉపాధితో పాటు సామాజిక ఆస్తుల కల్పనపై దృష్టి సారించాలి..** ఉపాధితో పాటు సామాజిక ఆస్తుల కల్పనపై దృష్టి సారించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జలసిరి కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లాల వారీగా మానిటరింగ్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు జిల్లాల్లో అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. ఈ సమావేశాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో పర్యటించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు : జూపల్లి కృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు.రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఈ నీటి ఎద్దడిని నివారించేందుకు 15 టీఎంసీల గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూ సరఫరా వ్యవస్థను కాపాడుతోందని వెల్లడించారు.

# రాజుపేట నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### నాయి బ్రాహ్మణుల ఐక్యత, సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలకు శ్రీకారం




**రాజుపేట సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాయి బ్రాహ్మణ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు వేల్పుగొండ సతీష్ సూచనల మేరకు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు చందర్లపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజుపేట గ్రామ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని నాయి బ్రాహ్మణ సభ్యుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా పగిడిపాల నరసయ్య, అధ్యక్షులుగా చందర్లపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కానూరు సూరిబాబు, ప్రధాన కార్యదర్శిగా వక్కలగడ్డ సుబ్బారావు, అడ్మినిస్ట్రేషన్ బాధ్యతలకు ఆముదాలపల్లి నారాయణరావు, కోశాధికారులుగా ఆముదాలపల్లి నారాయణరావు, చందర్లపాటి నరహరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు నాయి బ్రాహ్మణ కుల ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామంలోని నాయి బ్రాహ్మణ కుటుంబాల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా సంఘం పేరుతో బ్యాంకు ఖాతాను ప్రారంభించి, ప్రతి నెల సభ్యుల నుంచి కొంత మొత్తాన్ని పొదుపు రూపంలో జమ చేయాలని తీర్మానించారు. భవిష్యత్‌లో నాయి బ్రాహ్మణ సభ్యులకు ఎదురయ్యే సమస్యలు, అత్యవసర అవసరాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఈ నిధులను వినియోగించాలని నిర్ణయించారు. నాయి బ్రాహ్మణులంతా ఐక్యంగా ఉంటేనే సంఘం మరింత బలోపేతం అవుతుందని, ప్రతి సభ్యుడు సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. నూతన కమిటీ ఏర్పాటుతో రాజుపేట గ్రామంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మరింత చురుగ్గా పనిచేసేందుకు మార్గం సుగమమైందని సభ్యులు పేర్కొన్నారు.

## పదవుల కోసం పార్టీ మారేవారితో కాంగ్రెస్‌కు నష్టమేమీ లేదు

### మల్లంపల్లి మండల సాధనలో జేఏసీ పోరాటం కీలకం

### తప్పుల తడకల గెజిట్‌ను సరిచేసి పూర్తి మండలంగా ఏర్పాటు చేసిన ఘనత మంత్రి సీతక్కదే

### మల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎడ్ల అనిల్ రెడ్డి

**మల్లంపల్లి సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలు మారే కొంతమంది నాయకులు వెళ్లిపోవడం వల్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం ఉండదని మల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ఎడ్ల అనిల్ రెడ్డి అన్నారు. ప్రజల కోసం, మల్లంపల్లి మండల సాధన కోసం నిస్వార్థంగా పోరాడిన కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి అసలైన బలమని ఆయన స్పష్టం చేశారు. మల్లంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. మల్లంపల్లి మండల సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలు, వివిధ సామాజిక వర్గాలు ఏకమై జేఏసీగా ఏర్పడి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాయని గుర్తుచేశారు. ఆ సమయంలో తాను జేఏసీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించానని తెలిపారు. **అప్పటి కేసీఆర్ ప్రభుత్వంపై పోరాటం చేసి గెజిట్ సాధించాం** మల్లంపల్లి మండల ఏర్పాటే లక్ష్యంగా జేఏసీ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు, నిరసనలు నిర్వహించి అప్పటి కేసీఆర్ ప్రభుత్వంపై పోరాటం చేశామని అనిల్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి సాగించిన ఆ ఉద్యమం ఫలితంగానే మల్లంపల్లి మండలానికి గెజిట్ విడుదలైందని తెలిపారు. అయితే అప్పట్లో విడుదలైన గెజిట్‌లో పలు తప్పులు, తడకలు ఉండటంతో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. **మంత్రి సీతక్క చొరవతో పూర్తి స్థాయి మండలం** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుని మల్లంపల్లి మండలానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించారని అనిల్ రెడ్డి తెలిపారు. గత గెజిట్‌లోని లోపాలను సరిచేసి, మల్లంపల్లిని పూర్తి స్థాయి మండలంగా ఏర్పాటు చేయడంలో మంత్రి సీతక్క కీలక పాత్ర పోషించారని అన్నారు. మండల సాధన కోసం అప్పట్లో జేఏసీలో కలిసి పనిచేసిన వారిలో ఒకరిద్దరు ప్రస్తుతం బీఆర్ఎస్‌లో చేరినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని ఆయన వ్యాఖ్యానించారు. **"ప్రజల కోసం నిలబడే కార్యకర్తలే పార్టీకి బలం"** పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాంగ్రెస్ ఎప్పటికీ గుర్తిస్తుందని అనిల్ రెడ్డి అన్నారు. వ్యక్తిగత పదవులు, రాజకీయ ప్రయోజనాల కోసం వచ్చే వెళ్లే వ్యక్తుల కంటే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే కార్యకర్తలే పార్టీకి నిజమైన బలమని పేర్కొన్నారు. మల్లంపల్లి మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, మంత్రి సీతక్క నాయకత్వంలో మండలానికి మరింత అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తామని ఎడ్ల అనిల్ రెడ్డి తెలిపారు.



# హిందూ పండుగలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ద్వేషం ఎందుకు..?

- ఆందోళన చేస్తే గాని ప్రాజెక్టు నుండి నీళ్లు విడుదల చేయలేదు...!
- నీళ్లు విడుదల చేస్తున్నామని ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రకటన చేశారా..?
- కాంగ్రెస్ నేతల రాజకీయ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం....
- బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...




**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించాల్సిన ఏర్పాట్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, వేడుకలకు అడుగడుగునా ఆటంకాలు సృష్టించిందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు. సోమవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కరీంనగర్లో జరిగే వినాయక నిమజ్జనా ఉత్సవానికి అవసరమైన నీళ్లను ప్రాజెక్టుల నుండి విడుదల చేసే విషయంలో మొండి వైఖరిని ప్రదర్శించిందని ఆయన ఆరోపించారు. ఇటీవల కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వినాయక నిమజ్జన ఏర్పాట్ల కోసం ఆయా ప్రాంతాలను సందర్శించి , నీటి సమస్య ను పరిష్కరించాలని అధికారులకు , రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారని , అయినా కూడా నిన్నటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. హిందూ పండగల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ, వినాయక నిమజ్జనం సజావుగా జరగాలనే ఉద్దేశంతో బిజెపి ఆధ్వర్యంలో సోమవారం రోజున చింతకుంట కెనాల్ వద్ద భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించి , రేవంత్ రెడ్డి ప్రభుత్వ కళ్ళు తెరిపించే ప్రయత్నం చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆందోళనకు దిగివచ్చి ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా కెనాల్ కు నీటిని విడుదల చేయించడం జరిగిందని , ఇది ముమ్మాటికి హిందూ ప్రజల విజయమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హిందూ పండుగల పట్ల అనుసరిస్తున్న వైఖరి సరికాదన్నారు. ప్రధానంగా. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఎస్సారెస్పీ, మిడ్ మానేరు, ఎల్ఎండీ పరిధిలోని కాలువల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు సరిపడా నీటిని విడుదల చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించలేని స్థితిలో ఉందన్నారు. ఒకపక్క కాలువలన్నీ ఎండిపోయి, పొలాలు నీళ్లు లేక బీళ్లుగా మారుతున్న సమయంలో... కనీసం హిందువులందరి ఐక్యతా పర్వదినమైన గణేశ్ నిమజ్జనానికి నీళ్లు వదలకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. **కాంగ్రెస్ నాయకులవి సిగ్గుచేటు వ్యాఖ్యలు...** కరీంనగర్ కు చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు రాజకీయ అజ్ఞానిలా మాట్లాడుతున్నారని , నీటి విడుదల విషయంలో ఆ నాయకుడు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని బోయిన్పల్లి ప్రవీణ్ రావు ధ్వజమెత్తారు.. 100 ఓట్లు సాధించలేని , వార్డు మెంబర్ కూడా గెలవలేని వ్యక్తి ఈ విషయంలో కలగజేసుకొని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు నీటిని విడుదల చేస్తున్నట్టు ఆ నాయకునికి ప్రభుత్వం నుండి ఏమైనా అధికారికంగా పత్రం వచ్చిందా. లేదా నీటిపారుదల శాఖ మంత్రి చెప్పారా అనే విషయం చెప్పకుండా రాజకీయ చేయడం సరికాదు అన్నారు. అసలు హిందూ పండుగలపై కాంగ్రెస్ నేతలకు ద్వేషం ఎందుకని నిలదీశారు. ఈ విషయంలో కాంగ్రెస్ నాయకుడు చేస్తున్న అర్థరహిత రాజకీయ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బోయిన్పల్లి ప్రవీణ్ రావు అన్నారు. ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు ఎన్నం ప్రకాష్ , వెంకటేష్ , ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు ఆడిచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ న్యాయ విద్యార్థుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా దుప్పటి సుజయ్ రణదేవ్



**పరకాల, సెప్టెంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ న్యాయ విద్యార్థుల సంఘం (టీఎల్ఎస్ఏ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా పరకాల పట్టణానికి చెందిన న్యాయవాది దుప్పటి సుజయ్ రణదేవ్ నియమితులయ్యారు. టీఎల్ఎస్ఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కె. బలునాయక్ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాత్విక్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు దుప్పటి సుజయ్ రణదేవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ టీఎల్ఎస్ఏ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. న్యాయ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు వారి సంక్షేమం, అభ్యున్నతి, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. న్యాయ విద్యా వ్యవస్థలోని లోపాలు, విద్యార్థుల సమస్యలపై సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. పేదలు, పీడిత వర్గాలతో పాటు మారుమూల ప్రాంతాల ప్రజలకు న్యాయ హక్కులపై అవగాహన కల్పించి, వారికి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన టీఎల్ఎస్ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, ఉమ్మడి జిల్లా మిత్రులకు దుప్పటి సుజయ్ రణదేవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## పసుమర్తి పద్మ విహాన్ జన్మదిన వేడుకలు


### - 200 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



**కల్లూరు, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు పట్టణంలోని పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో పసుమర్తి పద్మ విహాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పసుమర్తి చంద్రరావు, దోసపాటి శ్రీనివాసరావుల మనవడు పసుమర్తి పద్మ విహాన్ (అమెరికా) పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి పద్మ విహాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంగా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి, మాజీ సర్పంచ్ బంకా బాబు, కౌన్సిలర్లు దాసరి సుధారాణి, భూక్య రాంబాయి, ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, యాస శ్రీకాంత్, ఖమ్మంపాటి వీరస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్, ఫిజికల్ ఉపాధ్యాయులు వీర రాఘవయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

### - సత్వర పరిష్కారానికి అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశాలు



**కల్లూరు, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు, వినతిపత్రాలను అధికారులకు సమర్పించారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులను సంబంధిత అధికారులు పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ, వాటిని నిర్ణీత సమయంలోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

## దేవనగర్‌లో ఘనంగా గౌరీ పూజా కార్యక్రమం

### - యాదవ కాలనీ వాసుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు





**మల్లంపల్లి (దేవనగర్), సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా దేవనగర్ గ్రామంలోని యాదవ కాలనీ వాసుల ఆధ్వర్యంలో వినాయకునికి ఘనంగా గౌరీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరీదేవికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్న భక్తులు గ్రామ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. పూజా కార్యక్రమాలతో యాదవ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వినాయకునికి పుష్పాలు, పత్రి, వివిధ రకాల పూజా సామగ్రితో ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. చిన్నారులు, మహిళలు, యువత, కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని యాదవ కాలనీ వాసులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుని ఆశీస్సులు పొందాలని వారు కోరారు.



# గోవిందరావుపేట నూతన తహశీల్దార్‌గా రవీందర్ బాధ్యతల స్వీకరణ



**ములుగు (గోవిందరావుపేట) సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల నూతన తహశీల్దార్‌గా రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు, రెవెన్యూ సేవల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తానని తెలిపారు.

# మల్లంపల్లి మండలంలో ప్రజావాణి




**మల్లంపల్లి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన 17 మంది అధికారులు హాజరై ప్రజల నుంచి 10 వినతిపత్రాలు, ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# జంగాలపల్లి గణపతి మండపం వద్ద ఘనంగా మహా అన్నదానం

- 400 మందికి అన్నప్రసాదం వడ్డింపు
- కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్
- భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయం డీఎస్పీ రవీందర్



**ములుగు సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ములుగు మండలం జంగాలపల్లి క్రాస్‌రోడ్ గ్రామంలో గణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.నాగపురి సాయి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సుమారు 400 మందికి అన్నప్రసాదం అందించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,ములుగు డీఎస్పీ రవీందర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కూనూరు అశోక్ గౌడ్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ముసినిపల్లి కుమార్ గౌడ్, జంగాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్నే రతన్, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# పీఆర్‌సీ యూత్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి పైగా అన్నప్రసాద వితరణ

**పెంటారెడ్డి కాలనీలో ఘనంగా కార్యక్రమం.. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు, కాలనీవాసులు**

**ఉప్పల్ సెప్టెంబర్ 21( పి సి డబ్ల్యూ న్యూస్):** పెంటారెడ్డి కాలనీలో పీఆర్‌సీ యూత్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి పైగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌సీ యూత్ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, కాలనీవాసులు, స్థానిక ప్రజలకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పీఆర్‌సీ యూత్ సభ్యులు తలారి మధు, సురేంద్ర నాయుడు, రామకృష్ణ రాజు, ముత్యమాచారి, సంపత్ రెడ్డి, నవీన్, గిరి, లింగయ్య, అజయ్, జీవన్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లంపల్లి అభివృద్ధికి సీతక్క కృషి: కాంగ్రెస్

**మండల అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరని స్పష్టం చేసిన మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి**



**మల్లంపల్లి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు మల్లంపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడారు. మల్లంపల్లి మండల అభివృద్ధికి మంత్రి సీతక్క కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎన్నికల ముందు ఓట్ల కోసం ములుగు జిల్లాకు సంబంధం లేని గ్రామాలను కలుపుతూ మల్లంపల్లి మండలాన్ని ప్రకటించారని శ్రీకాంత్‌రెడ్డి ఆరోపించారు. అనంతరం మల్లంపల్లి మండల సాధన కోసం జరిగిన పోరాటంలో మంత్రి సీతక్క పలుమార్లు ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ములుగు జిల్లాలోని గ్రామాలను కలుపుతూ మండలాన్ని ఏర్పాటు చేయించారని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడిగా పనిచేసిన స్వర్గీయ కుసుమ జగదీష్ పేరుతో మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేయించడం మంత్రి సీతక్క మానవత్వానికి నిదర్శనమన్నారు.ప్రస్తుతం మండల కేంద్రంలో తాత్కాలిక భవనాల్లో ప్రభుత్వ కార్యకలాపాలు కొనసాగుతున్నప్పటికీ, శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. నూతన ఎంపీడీవో భవనానికి రూ.1.70 కోట్లు, నూతన తహసీల్దార్ కార్యాలయ భవనానికి రూ.2.20 కోట్లు, మండలంలోని సీసీ రోడ్లకు రూ.3 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో ములుగు జిల్లా ముందంజలో ఉండాలనే లక్ష్యంతో ఎస్టీ గ్రామపంచాయతీలు, తండాల అభివృద్ధికి మల్లంపల్లి మండలానికి రూ.2.27 కోట్ల నిధులు ప్రకటించినందుకు మంత్రి సీతక్కకు మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్‌లో చేరారని ప్రకటించడంపై శ్రీకాంత్‌రెడ్డి స్పందిస్తూ.. పార్టీకి సంబంధం లేని కొందరిని చేర్చుకుని కాంగ్రెస్ నాయకులు చేరారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మల్లంపల్లి మండలం ఏ ఒక్కరి వల్ల ఏర్పడలేదని, అన్ని గ్రామాల ప్రజలు, నాయకులు, మహిళలు చేసిన పోరాటంతో పాటు మంత్రి సీతక్క కృషి ఫలితంగానే మండలం ఏర్పడిందని పేర్కొన్నారు.త్వరలో మల్లంపల్లిలో పోలీస్ స్టేషన్, షాపింగ్ కాంప్లెక్స్, డ్రైనేజీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధి కోసం మంత్రి సీతక్క చేస్తున్న కృషిపై అన్ని గ్రామాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని కొందరు వ్యక్తులు ఇతర పార్టీల్లో చేరినంత మాత్రాన మల్లంపల్లి మండల అభివృద్ధి ఆగదని శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ల్యాద శ్యామ్‌రావు, మండల సర్పంచులు రమణారెడ్డి, కార్తీక్, రాంమోహన్‌రెడ్డి, రాజేందర్, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ అధ్యక్షుడు రవిబాబు, రాంరెడ్డి, పోనుగంటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకళా జాతరగా 50 ఏళ్ల సాంస్కృతిక ప్రస్థానం

**ప్రజాకళా జాతరలో ౧ భాగస్వామ్యమే ఆహ్వానం**

**కొల్లాపురం విమలక్క 50 ఏళ్ల ప్రజా సాంస్కృతికోద్యమ ప్రస్థానానికి ఘన నివాళి**

**హైదరాబాదులో..సెప్టెంబర్ 26 నుంచి 28 వరకు ఆట - పాట - మాట**







**హనుమకొండ, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా ఉద్యమాలు, జానపద కళలు, విప్లవ గేయాలతో ఐదు దశాబ్దాలుగా ప్రజలను చైతన్యపరుస్తున్న కొల్లాపురం విమలక్క 50 ఏళ్ల ప్రజా సాంస్కృతికోద్యమ ప్రస్థానాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో ప్రజాకళా జాతర నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 26 నుంచి 28 వరకు 50 గంటల పాటు పాటఆటమాటలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగనున్నాయి. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్ట్స్ కళాభవనం (అరుణోదయ నగర్ ప్రాంగణం) వేదికగా జరిగే ఈ కార్యక్రమాల్లో ప్రజా కళారూపాలు, జానపద గేయాలు, బృందగానాలు, నృత్య ప్రదర్శనలు, ఉద్యమ గీతాలతో పాటు అంతరించిపోతున్న కళారూపాల పరిరక్షణపై చర్చలు నిర్వహించనున్నారు. ప్రజా ఉద్యమాలు, కుల హక్కులు, సామాజిక న్యాయం, స్త్రీ విముక్తి, పర్యావరణం తదితర అంశాలపై విమలక్క సాగించిన సాంస్కృతిక ప్రస్థానాన్ని ఈ సందర్భంగా స్మరించుకోనున్నారు.సెప్టెంబర్ 26న ఉదయం సుందరయ్య పార్క్ నుంచి ఆర్ట్స్ కళాభవనం వరకు ఊరేగింపు నిర్వహించనున్నారు. అనంతరం ప్రారంభ సభ, సాంస్కృతిక ప్రదర్శనలు కొనసాగనున్నాయి. మూడు రోజుల పాటు వివిధ ప్రజా సంఘాలు, కళాకారులు, సాహితీవేత్తలు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి అరుణోదయ కళాకారుడు, బహుజన సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బీకే బొడ్డ కుమారస్వామి, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి గడ్డం శరత్, సామాజిక జనం పాట కళా సంస్థకు చెందిన గద్దల నరసంగం, మహాత్మ జ్యోతిరావు పూలే న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, ఆడజన రాజ్యాధికార సమాఖ్యకు చెందిన గాజుల వెన్నెల, కూలి రైతు సమాఖ్య నాయకుడు పిట్టల రాజమౌళి, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకుడు ఏలియా తదితర ప్రజా, కుల సంఘాల నాయకులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఐదు దశాబ్దాల ప్రజా సాంస్కృతిక ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ నిర్వహిస్తున్న ఈ ప్రజాకళా జాతరలో కళాకారులు, ప్రజా సంఘాలు, సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం



**ఉప్పల్ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ డివిజన్ సౌత్ స్వరూప్ నగర్ కాలనీలోని సంజన మాలతి కాంప్లెక్స్‌లో అపార్ట్‌మెంట్ వాసులు గణేష్ నిమజ్జన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. నిమజ్జన వేడుకల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో దుగ్యాల రజిని, వేణుగోపాల్ రావు రూ.1,55,001కు లడ్డూను దక్కించుకున్నారు.అనంతరం అపార్ట్‌మెంట్ వాసులు, ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంతో అపార్ట్మెంట్లో పండుగ వాతావరణం నెలకొంది. అపార్ట్‌మెంట్ అధ్యక్షులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జలంధర్ రెడ్డి, కార్యదర్శి వెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు పురుషోత్తం రావు, కృష్ణతో పాటు పలువురు అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.



# చిన్నారుల నూతన వస్త్రాలంకరణ వేడుకకు సండ్ర



**సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పట్టణానికి చెందిన గొల్లమూడి శ్రీను, ఎసుమణి దంపతుల కుమార్తెలు లక్ష్మీ మహితాస్ని నూతన వస్త్రాలంకరణ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య హాజరై చిన్నారులు లక్ష్మీ మహితాస్నిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వేడుకలో పాల్గొన్నారు. సండ్ర వెంకట వీరయ్య రాకతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బంధువులు, ఆత్మీయులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. వేడుక సందడిగా సాగింది.

# వానర సేన గణపతి మండపంలో ఘనంగా మహాగణపతి హోమం

### లోకకల్యాణార్థం 51 నారికేళ అష్టద్రవ్య హవనం

### పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు





**హైదరాబాద్, సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్)** :లోకకల్యాణం, సమాజ శాంతిని ఆకాంక్షిస్తూ బేగంబజార్ ఫీల్‌ఖానాలోని వానర సేన గణపతి మండపం వద్ద 'విశ్వ విజయ్ మిత్ర మండల్' ఆధ్వర్యంలో సహస్ర మోదక, 51 నారికేళ అష్టద్రవ్య మహాగణపతి హోమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. మండప నిర్వాహకులు సూరజ్ వ్యాస్, హనుమాన్ వ్యాస్, కమల్ పాండేల నేతృత్వంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వేద పండితులు, ప్రధాన పూజారి ప్రసాద్ భట్ శిష్యబృందం ఆధ్వర్యంలో గణపతి పూజ, కలశ స్థాపన, మహాభిషేకం, పుష్పాలంకరణ, 51 కొబ్బరికాయలు–అష్టద్రవ్యాలతో ప్రత్యేక హవనం, మహామంగళహారతి వంటి విశేష పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్ శివశంకర్, పవన్ పూజారి, మహావీర్ శర్మ తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శివశంకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ప్రధాన పూజారి ప్రసాద్ భట్, అతిథులు మాట్లాడుతూ.. మహాగణపతి హోమం లో పాల్గొనడం వల్ల సర్వ విఘ్నాలు తొలగిపోయి, ప్రజలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. వ్యాపార కేంద్రమైన బేగంబజార్‌లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ హోమాన్ని తిలకించేందుకు బేగంబజార్ పరిసర ప్రాంతాల నుంచి మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.




# టీసీఎస్, యాక్సెంచర్‌లో కాకతీయ ప్రభుత్వ కళాశాల బీబీఏ విద్యార్థులకు ఉద్యోగాలు..

**హనుమకొండ సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్)** :కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), హనుమకొండకు చెందిన ముగ్గురు బీబీఏ విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికై కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. ఎం. అభినయ్, డి. శరత్ చంద్ర బీబీఏ విద్యార్థులు ిజూ సంస్థకు ఎంపిక కాగా, సామ్రాట్ బీబీఏ విద్యార్థి Accenture సంస్థకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్. అభినందించి, వారి విజయాన్ని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకుని మంచి కెరీర్‌ను నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.ఈ ప్లేస్‌మెంట్ కార్యక్రమానికి ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. ఎ. అనిల్ కుమార్‌లి ప్రత్యేక చొరవ తీసుకుని, విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం మరియు సహకారం అందించారు.వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. రాజశేఖర్, ప్రొఫెసర్ శ్రీనాథ్, రవికుమార్, చిన్న, వెంకన్న, దినకర్, శ్రీకాంత్, రమణ, సాగర్‌లి తదితర అధ్యాపకులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాల TSKC & ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ, కెరీర్ గైడెన్స్ మరియు ప్లేస్ మెంట్ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు.

# వెంకట సాయి నగర్ కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ ప్రారంభం

### కాలనీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలోని వెంకట సాయి నగర్ కాలనీలో రూ.13.75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన డ్రైనేజీ లైన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. నూతన డ్రైనేజీ లైన్ అందుబాటులోకి రావడంతో కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ మరింత మెరుగుపడటంతో పాటు, మిగిలిన ప్రాంతాలను కూడా ప్రధాన డ్రైనేజీ వ్యవస్థతో అనుసంధానం చేసేందుకు అవకాశం ఏర్పడింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వెంకట సాయి నగర్ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.కాలనీలో డ్రైనేజీ పనులు పూర్తవుతున్న నేపథ్యంలో సీసీ రోడ్ల పనులను కూడా త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. డ్రైనేజీ, రహదారుల పనులు పూర్తయితే కాలనీలో మౌలిక వసతులు మరింత మెరుగుపడి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.ఈ సందర్భంగా వెంకట సాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎ. విజయేందర్ రెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. రూ.13.75 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ లైన్ అందుబాటులోకి రావడం ద్వారా కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కీలక ముందడుగు పడిందని తెలిపారు. మిగిలిన సీసీ రోడ్ల పనులు కూడా పూర్తయితే కాలనీ మౌలిక వసతులు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు, చారి, పసుల ప్రభాకర్, ఎం.డి. జాంగీర్, కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి, గౌరవ సభ్యులు రమేష్ గౌడ్, ఎం. రవికుమార్, గోపాల్ యాదవ్, సర్వ సత్తయ్య యాదవ్, శివ శంకర్, సంజీవ, బాలయ్య, కమిటీ సభ్యులు జి. అశోక్, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ విద్యాసాగర్, రామకృష్ణ, శివకుమార్, బి. చలపతిరావు, నరేష్, గణేష్, నరసింహారెడ్డి, పి. మహేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కీర్తి,హరీష్, శేఖర్, చారి, సిద్ధు గౌడ్, బాల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత చదువులతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### • వినాయక మండపం వద్ద సరస్వతీ మాత పూజ..

### విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్ల పంపిణీ



**పరకాల, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** శివాజీ యువసేన గౌరవాధ్యక్షులు ఆర్.పీ. జయంత్ లాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సోమవారం సరస్వతీ మాత పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు కాటూరి జగన్నాథాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి జీవితంలో మంచి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూజ చేసిన నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు శివాజీ యువసేన నాయకులు వి. రాజేష్, రామ్ నాగరాజ్, పొన్నం అర్జున్, అఫ్రోజ్, ఎం.డి. ఖాసిం, జిల్లెల్ల రాజకుమార్, దినేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడే భావితరాల శిల్పి

### తెలంగాణ బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం విద్యలో నాణ్యత, సాంకేతికతతో పాటు విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలి: వక్తలు






**ఉప్పల్ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థి సమగ్ర వ్యక్తిత్వ వికాసంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమని, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పి ఉపాధ్యాయుడేనని పలువురు ప్రముఖులు కొనియాడారు. బడ్జెట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని బిర్లా నక్షత్రశాల ఆడిటోరియంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యుడు, శాసనమండలి భారతీయ జనతా పార్టీ పక్ష నేత ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయుడే కేంద్రబిందువని, పాఠశాలల్లో పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత గురువులపైనే ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం అంటే యావత్ సమాజ భవిష్యత్తును గౌరవించడమేనని అన్నారు.సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మధ్యతరగతి, పేద కుటుంబాల పిల్లలకు అందుబాటు ఫీజులతో నాణ్యమైన చదువును అందించడంలో బడ్జెట్ పాఠశాలలు విశేష సేవలందిస్తున్నాయన్నారు. పాఠశాలల నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారానికి ప్రభుత్వం, విద్యాశాఖ సహకరించాలని కోరారు.సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రసంగిస్తూ.. కృత్రిమ మేధస్సు, ఆధునిక సాంకేతికత సమాచారాన్ని అందించగలవు కానీ, విద్యార్థికి సరైన దిశను చూపించి మార్గదర్శనం చేసేది ఉపాధ్యాయుడేనని స్పష్టం చేశారు.విద్యార్థులను కేవలం మార్కులు, ర్యాంకులకే పరిమితం చేయకుండా సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సమస్యల పరిష్కారం, నైతిక విలువల వైపు నడిపించాలని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి జె. మల్లారెడ్డి, కోశాధికారి జె. శ్రీనివాసరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ పి. జాలంధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, కోశాధికారి మునీందర్ రావుతో పాటు పలువురు విద్యావేత్తలు, పాఠశాలల నిర్వాహకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవయుగ కాలనీలో వైభవంగా గణపతి పూజా కార్యక్రమం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశాయిపేట్ రోడ్డులోని నవయుగ కాలనీలో ఈరోజు వినాయకుని పూజా కార్యక్రమాన్ని కాలనీవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో సూరం మల్లారెడ్డి–దంపతులు, పోటు నరసింహారెడ్డి–దంపతులు, మరియు జూలూరి సతీష్ గౌడ్–దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి నివేదనలు అర్పించారు.ఈ సందర్భంగా కాలనీకి చెందిన భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు. భక్తుల సమక్షంలో పూజా కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా పూర్తయింది. అనంతరం స్వామివారి జయ జయధ్వానాలతో, "జై బోలో గణేష్ మహారాజ్ కి జై", "జై బోలో విఘ్నేశ్వర మహారాజ్ కి జై", "జై బోలో ఏకదంత మహారాజ్ కి జై" అంటూ మార్మోగిన జయకారాల మధ్య భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

# 'బేటీ పడావో' కంటే 'బేటీ బచావో' ముఖ్యం: ఆచార్య విమలసాగరసూరీశ్వర్జీ మహారాజ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళా సాధికారతతో పాటు వారి రక్షణకు సమాజం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రస్తుతం 'బేటీ పడావో' కంటే 'బేటీ బచావో' ఎంతో ముఖ్యమని జైనాచార్యులు ఆచార్య విమలసాగరసూరీశ్వర్జీ మహారాజ్ అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సోమవారం మహావీర్ స్వామి జైన శ్వేతాంబర్ సంఘ్ ఆధ్వర్యంలో 'భారతీయ నారీ: గౌరవం, భద్రత' సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాశ్చాత్య ధోరణుల ప్రభావంతో యువత ధర్మం, కుటుంబ వ్యవస్థలకు దూరమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. లవ్ జిహాద్, మత మార్పిడుల ముప్పు నుంచి మన సంస్కృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వక్త కాజల్ హిందుస్తానీ మాట్లాడుతూ.. వీర నారీమణుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ తరఫున కాజల్ హిందుస్తానీకి 'ఆర్య నారీ గౌరవ్ సమ్మాన్' పురస్కారం అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో జస్మత్ పటేల్, రిద్ధిష్ జాగీర్దార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**• అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ నాయకులు జెవి చలపతిరావు • కేంద్ర, రాష్ట్రాల ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించిన ఖమ్మం • రైతు, కార్మిక సంక్షేమానికి సమైక్య పోరాటమే శరణ్యం! • డప్పు దళాల మోతలు, ఎర్రజెండాల సైన్యం నడుమ కదం తొక్కిన శ్రమజీవులు • 28, 29, 30న ఖమ్మంలో జరిగే ఏఐకేఎంఎస్ 4వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జాతీయ నాయకులు జెవి చలపతిరావు అన్నారు. సమైక్య పోరాటాల ద్వారానే ప్రజా, కార్మిక, రైతు సంక్షేమాభివృద్ధి పథకాలు సాధ్యమని అన్నారు. ఈ నెల 28, 29, 30 తేదీల్లో జరగబోయే ఏఐకెఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం నగర వీధులు ఎర్రజెండాల చైతన్యంతో, శ్రమజీవుల సమర శంఖారావంతో ప్రతిధ్వనించాయి. చెమట చిందించి దేశానికి అన్నం పెట్టే రైతు, సమాజ పురోగతికి వెన్నెముకగా నిలిచే కార్మికుడి హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్), సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సమరభేరి మోగించారు. డప్పు దెబ్బల ఉద్వేగం, రెడ్ షర్ట్ వాలంటీర్ల క్రమశిక్షణతో కూడిన అడుగుల చప్పుడు నడుమ జిల్లా కార్యాలయం నుండి ఎన్ఎస్పి రోడ్డు, రైతు బజార్, భక్త రామదాసు కళాక్షేత్రం, మయూరి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా సాగిన భారీ ప్రదర్శన నగర ప్రజల్లో నవచైతన్యాన్ని నింపింది. ఈ సందర్భంగా జె.వి. చలపతిరావు మాట్లాడుతూ రైతు, వ్యవసాయ కార్మికుడు, కార్మికుడు, పేద కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు విస్మరించరాదన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోతే కుటుంబాన్ని ఎలా పోషించాలనే ఆందోళనలో రైతు ఉన్నాడని, ఉపాధి అవకాశాలు తగ్గితే కూలీ కుటుంబాల జీవనం ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం సాధించిన హక్కులు, చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.దేశవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొంటూ తక్షణమే కరువు సహాయ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, పంట ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించాలని కోరారు. రైతుల రుణమాఫీ, పంట రుణాలు, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, పంటల బీమా వంటి అంశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఉపాధి హామీని బలహీనపరిస్తే పేదలపై ప్రభావం**

ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చలపతిరావు అన్నారు. పథకం పేరు మార్పు, రాష్ట్రాల వాటాను పెంచే చర్యలు వంటి



అంశాలు గ్రామీణ పేదల ఉపాధిపై ప్రభావం చూపవచ్చని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించే పథకాలను బలోపేతం చేయాలని కోరారు.అంత్యోదయ పథకం కింద నిరుపేద కుటుంబాలకు అందుతున్న బియ్యం పరిమాణాన్ని తగ్గించే ప్రతిపాదనలు పేద కుటుంబాల ఆహార భద్రతపై ప్రభావం చూపుతాయని ఆయన అన్నారు. నిరుపేదలకు అందుతున్న 35 కిలోల బియ్యం విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

**విద్యుత్ రంగంలో మార్పులు సామాన్యులపై భారం కాకూడదు**

విద్యుత్ సవరణ బిల్లు2025పై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగంలో రాష్ట్రాల హక్కులు పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. స్మార్ట్ మీటర్లు, ముందస్తు చార్జీలు, క్రాస్ సబ్సిడీ వంటి అంశాలు సామాన్య వినియోగదారులు, రైతులపై ప్రభావం చూపకుండా చూడాలని కోరారు.తెలంగాణలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగించాలని, భవిష్యత్తులో వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసి రైతులపై అదనపు భారం మోపే పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే చర్యలను అడ్డుకోవాలని కోరారు.ప్రజా, కార్మిక,




రైతు హక్కుల పరిరక్షణ కోసం రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేదలు, ప్రజలు కలసి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని జె.వి. చలపతిరావు పిలుపునిచ్చారు. ప్రజల జీవన భద్రత, రైతుల పంటకు గిట్టుబాటు, కార్మికుల ఉపాధి, పేదల సంక్షేమం కోసం సాగించే ప్రజా ఉద్యమాల్లో ఐక్యతే ప్రధాన బలమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి. కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, మామిడాల బిక్షపతి, గైని ఐలయ్య, మాజీ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న, రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, ఏనుగు చంద్రారెడ్డి, శంకర్, సైదులు, దేవేందర్, జడ సత్యనారాయణ, ఆదిలక్ష్మి, వై. ప్రకాష్, వెంకటరామిరెడ్డి, ఐఎఫ్టియు నాయకులు అనురాధ, పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి మంగా, ఎం. గిరి, ఎస్కే కాసిం, రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణ, రమేష్, అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శు కిషన్, నాగన్న, ఐ వెంకన్న, జానకి, లక్ష్మక్క, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

---

# గౌలిగూడలో ఘనంగా గణేశుడి మహామంగళహారతి, అన్నదానం

**- హాజరైన బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు**





**గౌలిగూడ, సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):**గౌలిగూడ కోటబస్తీలోని రామాలయం వెనుక భాగంలో వక్రతుండ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పూజా కార్యక్రమాలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన మహామంగళహారతిలో పాల్గొన్న ఆయన, భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి పైగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజు యాదవ్, రవి యాదవ్, రాజ్‌కుమార్, సోనూ యాదవ్, నీలేష్‌లతో పాటు పలువురు కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ లోకానికి దక్కిన గౌరవం

**- బిజెపి రాష్ట్ర టీచర్ సెల్ కార్యవర్గ సభ్యుడిగా డాక్టర్ నెల్లూరి బెనర్జీ**
**- విద్యావేత్తగా, ప్రజానాయకుడిగా సుదీర్ఘ సేవలు**
**- భాజపా రాష్ట్ర నాయకత్వం సముచిత గుర్తింపు!**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అక్షరాన్ని ఆయుధంగా మలచి, వేలాది మంది విద్యార్థులకు మార్గదర్శిగా నిలిచిన ప్రముఖ విద్యావేత్త, రాజనీతి శాస్త్ర ఉపాధ్యాయుడు డాక్టర్ నెల్లూరి బెనర్జీకి తగిన గుర్తింపు లభించింది. భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర టీచర్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర టీచర్స్ సెల్ కన్వీనర్ కొంజెర్ల శ్రీనివాస్ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.డాక్టర్ నెల్లూరీ బెనర్జీ కేవలం తరగతి గదికే పరిమితం కాకుండా, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా దశాబ్దాలుగా నిరంతర కృషి చేస్తున్నారు. విద్యా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆయన, జాతీయ భావజాలంతో ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, యువమోర్చా వ్యవస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. బిజెపి ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధిగా పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ఆయన చూపిన చొరవ, నాయకత్వ లక్షణాలు ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచాయి. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా, ఉపాధ్యాయుల హక్కుల సాధనకు ఆయన నిరంతరం తపించేవారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి డాక్టర్ బెనర్జీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఉపాధ్యాయ లోకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.సిద్ధాంతానికి కట్టుబడి, నిబద్ధతతో పనిచేసే ఒక నిజమైన విద్యావేత్తకు రాష్ట్ర స్థాయిలో తగిన ప్రాధాన్యం దక్కడం పట్ల ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావుతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, విద్యావేత్తలు, ఆయన అభిమానులు డాక్టర్ బెనర్జీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# గిరిజన బాలికల వసతి గృహంలో కలకలం

**లీడర్ బాలికపై ఐదో తరగతి విద్యార్థినులపై దాడి ఆరోపణలు.. ఆసుపత్రికి తరలింపు**

**వార్డెన్ పురుషుడు కావడంతో సమస్యలు చెప్పుకోలేకపోతున్నామంటున్న విద్యార్థినులు, తల్లిదండ్రులు**

**ఏటూరునాగారం, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని గిరిజన బాలికల వసతి గృహంలో ఆదివారం రాత్రి చోటుచేసుకున్న ఘటన కలకలం రేపింది. వార్డెన్ అందుబాటులో లేని సమయంలో రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో హాస్టల్‌లో విద్యార్థినుల మధ్య గొడవ జరిగినట్లు సమాచారం.విద్యార్థినుల కథనం ప్రకారం.. హాస్టల్‌లో లీడర్‌గా వ్యవహరిస్తున్న ఓ బాలిక ఐదో తరగతికి చెందిన విద్యార్థినులను కర్రతో కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో భయాందోళనకు గురైన విద్యార్థినులు వెంటనే తమ తల్లిదండ్రులకు ఫోన్ చేసి తమను లీడర్ బాలిక కొడుతున్నట్లు చెప్పినట్లు తెలుస్తోంది.విషయం తెలుసుకున్న వార్డెన్ లింగయ్య వెంటనే హాస్టల్‌కు చేరుకుని పరిస్థితిని తెలుసుకున్న అనంతరం విద్యార్థినులను రాత్రివేళ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు సమాచారం. మరుసటి రోజు ఉదయం తల్లిదండ్రులు ఆసుపత్రికి చేరుకుని తమ పిల్లలను చూసినప్పుడు వారికి వైద్య చికిత్స అందుతున్న పరిస్థితి



కనిపించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు.తమ చిన్నారుల చేతులకు గ్లూకోజ్ పెట్టిన పరిస్థితిని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరైనట్లు సమాచారం. "చిన్న పిల్లలను ఇంతగా ఎందుకు కొడుతున్నారు.. పిల్లలకు ఏమైనా అయితే ఎవరు బాధ్యత వహిస్తారు?" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా, విద్యార్థినుల మధ్య జరిగిన ఘటన అనంతరం దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలిక కూడా తీవ్ర ఆందోళనకు గురై తన చేతికి గాయం చేసుకున్నట్లు సమాచారం. ఆమెను కూడా వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

**మహిళా వార్డెన్ కావాలంటున్న విద్యార్థినులు**

గిరిజన బాలికల వసతి గృహానికి ప్రస్తుతం పురుష వార్డెన్‌గా లింగయ్య విధులు నిర్వహిస్తున్నారని విద్యార్థినులు, కొందరు తల్లిదండ్రులు చెబుతున్నారు. బాలికల హాస్టల్‌లో తమ సమస్యలను,



వ్యక్తిగత ఇబ్బందులను పురుష వార్డెన్‌కు స్వేచ్ఛగా చెప్పుకోలేకపోతున్నామని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.బాలికల వసతి గృహంలో మహిళా వార్డెన్‌ను నియమించాలని విద్యార్థినులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థినుల భద్రత, హాస్టల్‌లో పర్యవేక్షణ, రాత్రివేళ సిబ్బంది అందుబాటులో ఉండే విధానం వంటి అంశాలపై సంబంధిత గిరిజన సంక్షేమ శాఖ అధికారులు సమగ్రంగా విచారణ జరిపించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆదివారం రాత్రి జరిగిన ఈ ఘటనపై అధికారులు పూర్తి వివరాలు సేకరించి, విద్యార్థినుల మధ్య గొడవకు అసలు కారణాలు ఏమిటి? ఘటన సమయంలో పర్యవేక్షణ ఎలా ఉంది? విద్యార్థినులకు సరైన వైద్యం అందించారా? వంటి అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

---

# కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

**కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం**

**ట్రేడ్ లైసెన్స్, భవన నిర్మాణ అనుమతులు తప్పనిసరి**

**మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి**

**కల్లూరు,సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి కోరారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ తదితర సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

**ఇంటి పన్నులు, నీటి బిల్లులు సకాలంలో చెల్లించాలి**

మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటి యజమాని ఇంటి పన్నును సకాలంలో చెల్లించాలని, అలాగే మున్సిపాలిటీ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటికి సంబంధించిన నీటి కొళాయి బిల్లులను కూడా నిర్ణీత సమయంలో చెల్లించాలని కమిషనర్ సూచించారు. ప్రజలు చెల్లించే పన్నులు, బిల్లుల ద్వారా సమకూరే ఆదాయం మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమాలకు, ప్రజలకు అందించే మౌలిక సేవలకు ఉపయోగపడుతుందని తెలిపారు.పన్నులు, నీటి బిల్లులు చెల్లించకుండా బకాయిలు ఉంచే వారిపై మున్సిపల్ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




**ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి**

మున్సిపాలిటీ పరిధిలో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని కమిషనర్ సూచించారు. లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించడం, గడువు ముగిసిన లైసెన్స్‌తో వ్యాపారం కొనసాగించడం చేయరాదన్నారు. నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలపై మున్సిపల్ చట్ట నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**భవన నిర్మాణానికి ముందస్తు అనుమతి తప్పనిసరి**

మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఇళ్లు, వాణిజ్య భవనాలు నిర్మించుకునే వారు ముందుగానే బిల్డింగ్ పర్మిషన్ పొందాలని కమిషనర్ సూచించారు. మున్సిపల్ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టడం, అనుమతించిన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేయడం వంటివి చేయరాదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే నిర్మాణాలపై మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పరిశుభ్రతపై ప్రజలు బాధ్యత వహించాలి**

కల్లూరు మున్సిపాలిటీని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి సహకరించాలని కమిషనర్ కోరారు. ఇళ్లలో ఉత్పత్తయ్యే తడి, పొడి చెత్తను వేర్వేరుగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. రోడ్లపై, డ్రైనేజీల్లో, కాలువల్లో చెత్త వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోకుండా సంబంధిత స్థల యజమానులు చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తొలగించి దోమల నివారణకు సహకరించాలని తెలిపారు.

**మన మున్సిపాలిటీ.. మన బాధ్యత**

కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కమిషనర్ పేర్కొన్నారు.ప్రజలు ఇంటి పన్నులు, నీటి బిల్లులు సకాలంలో చెల్లించడం, ట్రేడ్ లైసెన్సులు పొందడం, భవన నిర్మాణాలకు ముందస్తు అనుమతులు తీసుకోవడం, పారిశుద్ధ్య నిబంధనలు పాటించడం వంటి అంశాల్లో మున్సిపాలిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మన మున్సిపాలిటీ మన బాధ్యత అనే భావనతో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి కల్లూరు మున్సిపాలిటీ అభివృద్ధికి భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి కోరారు.

# క్రీడా ప్రతిభకు పదును...జిల్లా జట్లకు ఎంపిక

**కల్లూరు మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు**

**పాల్గొన్న 500 మంది క్రీడాకారులు**

**కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ కు అభినందనలు**



**కల్లూరు, సెప్టెంబరు 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కల్లూరు మండల పాఠశాలల క్రీడల సమాఖ్య, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. 14, 17 సంవత్సరాల బాలురకు వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కల్లూరు మండలంలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలకు చెందిన సుమారు 500 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. బాలురకు మొదటి రోజు, నేడు బాలికలకు రెండో రోజు పోటీలు నిర్వహించనున్నారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్, గేమ్స్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు పెడకంటి రామకృష్ణ ఆధ్వర్యంలో మినరల్ వాటర్, పౌష్టికాహారం, ఉచిత భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు భోజనం, మంచినీటి వసతి కల్పించడంలో సహకరించిన కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణకు కల్లూరు మండల వ్యాయామ విద్యాశాఖ తరఫున నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలను కల్లూరు మండల విద్యాశాఖ అధికారి పొదిలి పద్మ, టోర్నమెంట్ కన్వీనర్ పత్తిపాటి నివేదిత, మండల ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కే.తులసి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడా భీమా, పసుపులేటి వీరరాఘవయ్య, రాధాకృష్ణ, సతీష్, రమాదేవి, పద్మ, త్రివేణి తదితరులు సమన్వయంతో నిర్వహించారు. పెనుబల్లి మండలం ఎంఎస్డిఓ బండి రాము, కల్లూరు, పెనుబల్లి మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని పోటీలను విజయవంతంగా నిర్వహించారు. విజేతల వివరాలుకబడ్డీ 14 బాలుర విభాగంలో తెలంగాణ గ్రామర్ స్కూల్ ప్రథమ స్థానం, పీఎం శ్రీ ప్రభుత్వ హైస్కూల్ కల్లూరు ద్వితీయ స్థానం సాధించాయి. కోకో 17 బాలుర విభాగంలో ప్రతిభ విద్యాలయం ప్రథమ స్థానం, పీఎం శ్రీ ప్రభుత్వ హైస్కూల్ ద్వితీయ స్థానం పొందాయి. వాలీబాల్ 17 బాలుర విభాగంలో పీఎం శ్రీ ప్రభుత్వ హైస్కూల్ కల్లూరు ప్రథమ స్థానం, జెడ్పీహెచ్ఎస్ చంద్రుపట్ల ద్వితీయ స్థానం సాధించాయి. వాలీబాల్ 14 బాలుర విభాగంలో విజ్ఞాన్ హైస్కూల్ ప్రథమ స్థానం, జెడ్పీహెచ్ఎస్ చెన్నూరు ద్వితీయ స్థానం పొందాయి. నేడు బాలికలకు రెండో రోజు క్రీడా పోటీలు నిర్వహించి, ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులతో జిల్లా స్థాయి జట్లను ఎంపిక చేయనున్నట్లు ఎంఈఓ పొదిలి పద్మ తెలిపారు.

# స్ట్రేంజర్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం విజయవంతం



**రామడుగు సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు రామడుగు గ్రామంలో స్ట్రేంజర్స్ యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో విగ్రహధాత స్థానిక 7వ వార్డు సభ్యులు ఎండీ ఆరీఫ్ కుల మతాలకు అతీతంగా అన్నదానం, కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యం హాజరయ్యి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. వారితో పాటు స్థానిక సర్పంచ్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. కుల మతాలకు అతీతంగా ఇట్టి మహోత్తర దైవ కార్యాన్ని చేపట్టిన ఎండీ ఆరీఫ్ కి మరియు స్ట్రేంజర్స్ యూత్ క్లబ్ రామడుగుకి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గుర్రం నర్సాగౌడ్ నియామకం

**క్యాంపు కార్యాలయంలో నియామక పత్రం అందజేసిన డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం**




**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** చొప్పదండి నియోజకవర్గం, గంగాధర మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుర్రం నర్సాగౌడ్ ను జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం నేడు కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ...గత 30 సంవత్సరాలుగా క్రియాశీల కార్యకర్తగా, ఎలాంటి పదవులు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న గుర్రం నర్సాగౌడ్ చిత్తశుద్ధిని, నిబద్ధతను గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. పార్టీ కష్టకాలంలో కూడా జెండా మోసిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, గంగాధర మండలంతో పాటు చొప్పదండి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నర్సాగౌడ్ కృషి చేయాలని ఆదేశించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యంకి, రాష్ట్ర మంత్రులకు జిల్లా కాంగ్రెస్ పెద్దలకు గుర్రం నర్సాగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు.

# వర్షంతో రోడ్లు ఛిద్రం.. ప్రజల ఇబ్బందులకు పరిష్కారం..

**ఖుబాముకర్రంపుర మసీదు పరిసరాల్లో**

**ప్యాచ్‌వర్క్ పనులు.. బురద తొలగింపు..**





**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 21(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖుబా మసీదు నుండి ముకర్రం మసీదు పరిసర ప్రాంతాల్లో రోడ్లపై చిన్నచిన్న గుంతలు ఏర్పడి, బురద పేరుకుపోవడంతో స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీరు నిలిచిపోవడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు ఎంఐఎం కార్పొరేటర్ మహ్మద్ మాజిద్ హుస్సేన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సమస్యపై స్పందించిన కార్పొరేటర్ సంబంధిత సిబ్బందితో మాట్లాడి వెంటనే ప్యాచ్‌వర్క్ మరమ్మతులు చేపట్టించారు. రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి, రాకపోకలకు అనుకూలంగా ఉండేలా మరమ్మతులు చేయించారు. అలాగే ముకర్రంపుర మసీదు పరిసర ప్రాంతాల్లో వర్షం కారణంగా పేరుకుపోయిన బురద, మట్టిని సిబ్బందితో తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. వర్షాల సమయంలో ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు. రోడ్లపై గుంతలు ఏర్పడిన ప్రాంతాలను గుర్తించి దశలవారీగా ప్యాచ్‌వర్క్ చేయిస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేయడంతో పాటు, ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా రోడ్లను సురక్షితంగా ఉంచడమే లక్ష్యంగా పనులు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని మహ్మద్ మాజిద్ హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో తౌసిఫ్ ఖాన్, మహ్మద్ యూసుఫ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ముకర్రంపుర బాలికల పాఠశాలకు రాత్రివేళ ఆకతాయిల బెడద..

**- తాళాలు, తలుపులు ధ్వంసం.. బెదిరింపు రాతలు! పోలీసులకు ఫిర్యాదు..**





GOVT. GIRLS HIGH SCHOOL UM
MUKARAMPURA, KARIMNAGAR

Karimnagar,
Date:- 21-09-2026.

To,
The Station House officer,
I Town Police Station,
Karimnagar.

Sir,

Sub:- GHS, Girls, Mukarampura, Knr Class VIII, room's lock was broken, by Some introders and ill activities by Unsocial elements. Since few days. Application for necessary action.

Ref:- Information and eye witners of OS and staff members.

With reference to the Subject cited above I am to submit that some unidentified and Unsocial elements are introducing in night time in our school premises and trying to break the locks of class rooms spl. VIII class and the door is also destroyed and they warn to us not to keep locked all the classrooms and threaten to the staff by writing on the door.

Hence I request you to kindly pursue the Issue and take the necessary action.

Thank You

Yours Sincerely
Head Master
G.G.I.S. UM, MUKARAMPURA
KARIMNAGAR.
8790003597

**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ముకర్రంపుర ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రాత్రివేళ గుర్తుతెలియని వ్యక్తులు ఆకతాయితనానికి పాల్పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. పాఠశాల తలుపులు, తాళాలు ధ్వంసం చేయడంతో పాటు, కొత్తగా ఏర్పాటు చేసిన తాళాలను సైతం పగులగొడుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. అంతేకాకుండా ఉపాధ్యాయులను భయపెట్టేలా బెదిరింపు రాతలు రాస్తున్నట్లు వెల్లడించారు. విషయం తెలుసుకున్న స్థానిక ప్రజాప్రతినిధి పాఠశాలను స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐకి ఫిర్యాదు చేసి, పాఠశాల పరిసరాల్లో రాత్రివేళ ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేయాలని కోరారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఐ త్వరలోనే అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీని బలోపేతం చేస్తాం


**- ఖమ్మంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నూతన కార్యవర్గం**

**- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమ నిధులు పూర్తిగా వారికే ఖర్చు చేయాలి**

**- తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి గట్ల రాజన్న**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఖమ్మం జిల్లాలో క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి గట్ల రాజన్న తెలిపారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామల్ల సత్యం ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం నగరంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గట్ల రాజన్న ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నిర్మాణం, ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఖమ్మం జిల్లాలో పార్టీని మరింత విస్తృతం చేసే లక్ష్యంతో నూతన బాధ్యతలను ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పెరుమాళ్ళపల్లి నాగార్జున, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పోలూరి వినయ్, ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా తెల్లాపుట్ట జగపతి బాబు, జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రటరీగా తెల్లూరి జితేందర్, ఖమ్మం నగర అధ్యక్షుడిగా కొప్పుల రామారావు, డివిజన్ కార్యదర్శులుగా రామకృష్ణ, రాజులను నియమిస్తూ సాధరంగా ఆహ్వానించి, అభినందించి పార్టీ కండువాను కప్పి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా గట్ల రాజన్న మాట్లాడుతూ... బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తదితర అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కేటాయించే బడ్జెట్ నిధులు



పూర్తిస్థాయిలో ఆయా వర్గాల సంక్షేమానికే వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొని వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలో పార్టీని గ్రామస్థాయి నుంచి పట్టణ, మండల, జిల్లా స్థాయి వరకు పటిష్టంగా నిర్మించేందుకు నూతనంగా నియమితులైన నాయకులు కృషి చేయాలని సూచించారు, జిల్లా అధ్యక్షులు దామల్ల సత్యం మాట్లాడుతూ... పార్టీపై నమ్మకంతో బాధ్యతలు స్వీకరించిన ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజలతో మమేకమై పనిచేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని ప్రజా సమస్యలపై పనిచేసే బలమైన వేదికగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. అట్టడుగు వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, నూతనంగా నియమితులైన బాధ్యులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**- సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు**




**కల్లూరు, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో కల్లూరు మండలం, మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో డి చంద్రశేఖర్ కు వినతిపత్రం అందజేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను బదిలీ చేసే ప్రక్రియను ఆపాలి అని వినతిపత్రంలో కోరారు. పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా చేయాలి అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్స్ ఇప్పటివరకు రాలేదని వెంటనే అందించాలి అని తెలిపారు. అయిదవ తరగతి పిల్లలకు ఇంగ్లీషు వర్క్ బుక్స్, గణితము పుస్తకాలు వెంటనే అందించాలి అన్నారు. వంటగదిలేని పాఠశాలల్లో వెంటనే వంట గదులు ఏర్పాటు చేయాలి, బాలికల ఉన్నత పాఠశాలకు సోలార్ పెన్సిల్ ఏర్పాటు చేయాలి, బాలికల అందరికీ సానిటరీ పాడ్స్ అందుబాటులో ఉంచాలి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి అన్ని పాఠశాలలకు కొత్త ఉపాధ్యాయులను నియమించాలి అన్నారు. ఇప్పటికే పాఠశాలల్లో ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో ఘనంగా పసుమర్తి పద్మ విహాన్ జన్మదిన వేడుకలు



**కల్లూరు, సెప్టెంబరు 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అమెరికాలోని నార్త్ కెరోలినా నగరంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, దోసపాటి శ్రీనివాసరావుల ముద్దుల మనవడు చిరంజీవి పసుమర్తి పద్మ విహాన్ పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆత్మీయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయులు విహాన్‌ను ఆశీర్వదించి, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. వేడుకల్లో చిన్నారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా తీసుకున్న ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి.

# గణనాథుని కరుణాకటాక్షాలు నియోజకవర్గంలోనీ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..

**రామడుగు21 సెప్టెంబర్ (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా రామడుగు మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని అన్నవితరణచేశారు. అదేవిధంగా ఆయా మండపాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నవితరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ వినాయక



చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్ రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జవ్వాజి హరీష్, తాసిల్దార్ రాజ మల్లయ్య, ఎస్ఐ రాజు, ఎంపీడీవో రాజేశ్వరి, సర్పంచులు, మొయిజ్, వీర్ల నర్సింగరావు, నునుకొండ అంజలి, శైలజ, మల్లేశం, పులి ఆంజనేయులు గౌడ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి, కత్త మధు, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజమ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశురామ్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను దర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**సత్తుపల్లి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :**సత్తుపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య పలు గణేష్ మండపాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని శ్రీనివాస థియేటర్ రోడ్, బైపాస్ రోడ్, తుమ్మూరు రామారావు వీధి, జూపల్లి కంటి ఆసుపత్రి రోడ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి గణనాథునికి పూజలు చేశారు.అనంతరం అంబేద్కర్ నగర్‌లో ముత్యాలమ్మ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయకుని ఆశీస్సులతో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సండ్ర వెంకట వీరయ్య ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు వైద్య పరీక్షలు పూర్తి

**- మిగిలిన వారికి కూడా పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు..**

**కరీంనగర్,సెప్టెంబర్21(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో మక్కా ముకర్రమా హజ్ యాత్రకు వెళ్లనున్న కరీంనగర్ జిల్లా హజ్ యాత్రికులకు తొలి దశ వైద్య పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు. కరీంనగర్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలోని సదరం హాల్‌లో సెప్టెంబర్ 19, 20 తేదీల్లో నిర్వహించిన ఈ మెడికల్ స్క్రీనింగ్ కార్యక్రమానికి హజ్ యాత్రికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.రాష్ట్ర హజ్ కమిటీ కోఆర్డినేటర్లు మహమ్మద్ రియాజ్ అలీ రిజ్వీ, సయ్యద్ ఇర్ఫానుల్ హక్ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు కొనసాగాయి. జిల్లాకు చెందిన మొత్తం 122 మంది హజ్ యాత్రికుల్లో సుమారు 105 మంది పురుషులు, మహిళలు తమ వైద్య పరీక్షలను పూర్తి చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా హజ్ సొసైటీ జనరల్ సెక్రటరీ మసూద్ అలీ అక్బర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ ఫయాజ్ అలీ రిజ్వీ, కోశాధికారి మహమ్మద్ అబ్దుల్ ముక్తదిర్ ముక్రం యాత్రికులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకత్వం అందించారు.ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి. వీరా రెడ్డి పర్యవేక్షణలో క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ నవీనా వైద్యులు, పారా మెడికల్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి స్క్రీనింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు చేశారు. పరీక్షల అనంతరం వైద్య నివేదికలను వీలైనంత త్వరగా అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అనివార్య కారణాల వల్ల నిర్ణీత తేదీల్లో వైద్య పరీక్షలకు హాజరుకాలేకపోయిన మిగిలిన హజ్ యాత్రికుల కోసం శనివారం కూడా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు మహమ్మద్ రియాజ్ అలీ రిజ్వీ తెలిపారు. సంబంధిత యాత్రికులు మరిన్ని వివరాల కోసం 9849274336, 9440078 522 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.





# పాయల్ మెహతా మృతి జర్నలిజం రంగానికి తీరని లోటు

- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి
- జాతీయ రాజకీయాలను ప్రజలకు చేరువ చేసిన సీనియర్ జర్నలిస్ట్



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, సిఎన్ఎన్ న్యూస్ 18, అసిస్టెంట్ ఎడిటర్ పాయల్ మెహతా ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఆమె మృతి భారత జర్నలిజం రంగానికి తీరని లోటని జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఖదీర్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.పార్లమెంట్ వ్యవహారాలు, జాతీయ రాజకీయాలు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కీలక అంశాలను సుదీర్ఘకాలం కవర్ చేసిన పాయల్ మెహతా వృత్తిపట్ల అంకితభావంతో పనిచేశారని వారు గుర్తుచేశారు. పలు ప్రముఖ జాతీయ మీడియా సంస్థల్లో సేవలందిస్తూ రాజకీయ జర్నలిజంలో తనదైన ముద్ర వేశారని తెలిపారు.కేవలం 46 ఏళ్ల వయసులోనే పాయల్ మెహతా కన్నుమూయడం అత్యంత విషాదకరమని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు అన్నారు. 1979 సెప్టెంబర్ 22న జన్మించిన ఆమె, 2026 సెప్టెంబర్ 20న ముంబైలో ఆకస్మిక అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారని తెలిపారు. తన 47వ పుట్టినరోజుకు కేవలం రెండు రోజుల ముందు ఆమె మరణించడం జర్నలిస్టు సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందన్నారు.పాయల్ మెహతా ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, సహచర జర్నలిస్టులకు ఖమ్మం జిల్లా కమిటీ తరఫున సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె జర్నలిజం సేవలు, వృత్తి నిబద్ధతను ఎల్లప్పుడూ స్మరించుకుంటామని పేర్కొన్నారు.

# 108 ప్రసాదాలతో గణనాథునికి ఘన నైవేద్యం

**వివేకనగర్‌లో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు**

**16 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం.. ఉత్సవాలకు గతంలో ఉత్తమ అవార్డు**

**హనుమకొండ, సెప్టెంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వినాయక చవితి సందర్భంగా హనుమకొండ వివేకనగర్ కాలనీలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీ గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం 108 రకాల ప్రసాదాలతో గణనాథునికి మహా నైవేద్యం సమర్పించారు. ప్రత్యేకంగా అలంకరించిన గణపతి మండపం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమానికి కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు.పూజారి ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, వివిధ రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. గణపతి నామస్మరణ, మంత్రోచ్చారణలతో పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో ఉత్సవ ప్రాంగణంలో పండుగ సందడి నెలకొంది.**16 ఏళ్లుగా భక్తి సంప్రదాయానికి ప్రతీకగా..** శ్రీ గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో వివేకనగర్ కాలనీలో గత 16 సంవత్సరాలుగా గణనాథుని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లు సమితి నిర్వాహకులు శ్రీపద సుధాకర్ రావు, బుర్ర విజయపాల్ తెలిపారు. కాలనీవాసుల సహకారం, భక్తుల భాగస్వామ్యంతో ప్రతి సంవత్సరం ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గణపతి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా కాలనీవాసులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే సామాజిక వేదికగా కూడా నిలుస్తున్నాయని తెలిపారు.**ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు** శ్రీ గణపతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు గతంలో ప్రత్యేక గుర్తింపు లభించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి శ్రీ గణపతి సేవా సమితికి ఉత్తమ





అవార్డు లభించిందని తెలిపారు. ఈ గుర్తింపు సమితి నిర్వహిస్తున్న ఉత్సవాల ప్రత్యేకతకు, కాలనీవాసుల సహకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. **భక్తి, సంప్రదాయం, సామాజిక ఐక్యతకు ప్రాధాన్యం** గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసేలా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కాలనీలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని కోరుకున్నారు. రానున్న రోజుల్లోనూ కాలనీవాసుల సహకారంతో ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ గణపతి సేవా సమితి సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల రాకతో వివేకనగర్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

# తెలంగాణ తొలి ఉద్యమ నేత, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ: బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం..



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తొలి ఉద్యమ నేత, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం కొనియాడారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమ సారథి అని, 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజల్లో నింపారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని, శాసనసభ్యత్వాన్ని కూడా తృణప్రాయంగా త్యాగం చేసిన నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.చేనేత కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం జీవితాంతం పోరాడారనీ, ఆయన ఆశయాలను , ఆకాంక్షలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుసంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి , గుజ్జ శ్రీనివాసరావు , కరివేద మహిపాల్ రెడ్డి ఆడిచర్ల రాజు, గుంజేటి శివ , శీలం శ్రీనివాస్ , జీడి మల్లేశం , కార్పొరేటర్ పెద్దపెల్లి జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఊర చెరువు పరిరక్షించండి...


**ఎఫ్.టి.ఎల్ ఆక్రమణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు..**

**జాయింట్ సర్వేకు ఆదేశించిన జిల్లా కలెక్టర్..**

**కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్ కొత్తపల్లి ఊర చెరువు ఎఫ్.టి.ఎల్ పరిధిలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, చెరువును కాపాడాలని కోరుతూ సోమవారం రోజున కొత్తపల్లి మాజీ పట్టణ అధ్యక్షులు కెంచ శేఖర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన కలెక్టర్.. తక్షణమే జాయింట్ సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు.కొత్తపల్లి ఊర చెరువు సుమారు 876 ఎకరాలకు సాగునీరు అందిస్తుండగా, కొత్తపల్లి ప్రాంత ప్రజలకు ప్రధాన తాగునీటి వనరుగా ఉంది. మత్స్యకారులకు చేపల పెంపకానికి, రజకులకు బట్టలు ఉతకడానికి ఇదొక ఏకైక నీటి ఆధారం. ఈ చెరువు నిండినప్పుడు కొత్తపల్లితో పాటు రేకుర్తి,



కొత్తయాస్వాడ, జ్యోతినగర్, వావిలాలపల్లి వరకు భూగర్భ జలాలు పెరిగి ఆయా ప్రాంతాల ప్రజల నీటి అవసరాలు తీరుతున్నాయి. సర్వే నెం. 686, 687లలో రియల్ ఎస్టేట్ బ్రోకర్లు, వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా నాలా కన్వర్షన్ చేయించి, అక్రమంగా మట్టి నింపుతూ చెరువు నీటి సామర్థ్యాన్ని తగ్గిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.జయ గార్డెన్ వెనుక ఉన్న ప్రధాన మురికి కాలువను ధ్వంసం చేసి మట్టితో పూడ్చివేయడం



తేది: 21-09-2026

K. Shekar
(కెంచ శేఖర్)
కొత్తపల్లి,
మం & జిల్లా కరీంనగర్.
సెల్ నెం.8374832356

వల్ల 17వ డివిజన్‌లోని మురుగునీరు ఒకచోట నిలిచిపోయే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. ఎఫ్.టి.ఎల్ పరిధిలోని సర్వే నెంబర్లలో ఎలాంటి మోకా ఎంక్వైరీ చేయకుండా, రిజిస్ట్రేషన్లు జరగకుండా చూడాలని కోరారు. మున్సిపల్, ఇరిగేషన్ అధికారులకు ఇంతకుముందు పలుమార్లు విజ్ఞప్తి చేసినా చర్యలు శూన్యమని ఆరోపించారు.కలెక్టర్ స్పందించి వెంటనే జాయింట్ సర్వే కోసం కరీంనగర్ ఆర్డీవో, కొత్తపల్లి ఎంఆర్ఓ, నీటిపారుదల శాఖ అధికారులు మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అయితే, ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ వెంచర్లు, నాలా కన్వర్షన్లు చేపట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్, దుబ్బసి సునీల్, వేముల శివ, మహేశని హరిబాబు పాల్గొన్నారు.